శ్రీశ్రీగద్వాల మహారాణిగారి ద్వితీయతనయ వివాహ సందర్భములో ఎందరో పండితులు, విద్యావంతులు మున్నగువారికి చాలద్రవ్యము విరాళముగా నొసగబడినసంగతి చాలమందికి తెలియదేమో. అట్టిమొత్తములుగాక ఇప్పుడు ౧౦౦౦ రూపాయలు కేవలము యీనగరమందలి వివిధ సంస్థలకే దానమిచ్చుటను వేరుచో ప్రకటించినారము. ఇందు రెండు విశేషములు కనబడుచున్నవి. ఒకటేమన వివాహ సందర్భములలో ప్రజాహిత సంస్థలకు సహాయముచేయుట. మనరాష్ట్రములో ఎందరో రాజులు, నవాబులు, ధనికులు ఎల్లప్పటికి వివాహములు జరుపుచుందురు, అట్టివివాహములలో ఎత్తిత్రికు త్రొట్లకు. (ౘౌండీలకు, (ఇవి అన్నిటికన్న పెద్దపద్దులు) భోగమువారికి, ఊరేగింపులకు, మందుగాల్పులకు, (అనగా అవుట్లు పిట్టలు మున్నగునట్టివి,) ఎంతయో వ్యయముచేయుదురు. కానిపట్టుమని పదిరూపాయలే సంస్థకీనీయరు. కారణమేమన వారికాయాచారమెవ్వరును నింకనునేర్పలేదు.

మనమహారాణీగారి యీయుదారాచార్యమును జూచి అట్టివారందరును పాఠము నేర్చుకొనదగినదే. తమఆనంద సమయములో ప్రజాహిత సంస్థలను, బీదసంస్థలను జ్ఞాపకముచేసికొనుట చాలప్రశంసనీయము.

ఇక రెండవ విశేషమేమన ఈపట్టికనుజూచినవారు శ్రీమహారాణిగారి నిష్పక్షపాతబుద్ధిని వెల్లడించునని గుర్తెరుగగలరు. శ్రీవారిదానములలో ఆంధ్రుల సంస్థలు హిందువులసంస్థలు మాత్రమే చేరియుండలేదు. మహమ్మదీయ సంస్థలు, క్రైస్తవసంస్థలు, సర్వవర్గములసంస్థలు, కర్ణాటమహారాష్ట్రసంస్థలన్నియు చేరినవి. ఇదిహిందూముసల్మానులుభయులును ఆదర్శముగా గొనదగిన విషయము. హిందూముసల్మానులు దినదినము కొంజరి స్వార్థపరుల బోధలకులోనై దినదినమునకు విభిన్నాభిప్రాయులగుచుండిన యీకాలములో నిట్టిపెద్దలచే ధనికులు, అధికారవర్గమందుండువారు రెండు మతములవారిని సమానముగా చూచుచువచ్చిన త్వరలో పూర్వపునైకమత్యము మరలపర్పడక మానదు.

శ్రీమహారాణి యుదారాచార్యమును మేమభినందించుచు వారికిని వారిసంతతికిని దైవము నిత్యాభివృద్ధి కలిగించు గాతయని కోరుచున్నాము.

హరిజనులకు భజననిషేధము

ఈనగరమునకు సమీపమునగల దత్తాత్రేయగుట్టపై నొకదేవాలయములో మొన్నటి జాను [illegible] వ తేదినాడు హరిజనులు మెప్పటి ఆచార ప్రకారము భజనగావింపబోగా ఆదేవాలయముయొక్క పూజారి వారినిభజనచేయరాదని నిషేధించెననియు వారు తాము దేవాలయములోనికిపోక దేవాలయముముందుభజనచేసికొని పోయెదమని చెప్పగా పూజారి వారిప్రార్థననిరాకరించి గుట్టక్రిందగల అగ్రజాతిహిందువులను పిలుచుకొనివచ్చి బెదరించెననియు, హరిజనులుఅంతటవిషమపరిస్థితులేర్పడునేమోయని భయపడి గుట్టదిగి వెళ్లిపోయిరనియు ఒకవార్త ఆంధ్రపత్రికయొక్క స్థానికవిలేఖరి వలన తెలిసినది.

ఇది యెంతకరుణమైనవార్త! సాధారణముగా హరిజనులు అగ్రజాతివారలనబడువారలపవిత్రముగల దేవాలయములకు పోవుటకేజంకుచుందురు. అందువలన సాధారణముగా పోవుటయే మానుకొనినారు. ఆదేవాలయములకు పోయిననే వారికిసిద్ధించని పురుషార్థమేదికలదుఅని అనుకొను వారలును అనేకులుగలరు ఇటువంటిస్థితిలో గాంధిమహాత్ముని హరిజనోద్ధరణోద్యమతత్త్వము కొంతవరకైనను గ్రహించినవారైనచో తానే హరిజనులను తనదేవాలయమునకు ఆహ్వానించి వారికి భగవద్భక్తి భజన నేర్పవలసియుండును. అది పోయి వారంతటవారు భక్తితోవచ్చి భజనచేసికొందుమనినను—అదియు లోపలికిపోక బైటనే—వారినితరుమగొట్టు అగ్రజాతులచర్య యెంతి మహాఘము, యెంతఅనుదారము!

అందులోను ఆగుట్టపైకి ఆనాడుహరిజనులు క్రొత్తగాపోలేదనియు, ఇదివరకు ౬సంవత్సరములనుండి ప్రతిశనివారము కొన్నిహరిజన భజనమండలులు అక్కడభజన గావించుచుండు వాడుక కలదనియు, తెలియుచున్నది. ఇప్పుడు దేశమంతటను అగ్రజాతివారలు హరిజనుల నుద్ధరించుటకై యత్నించుచున్నారు కాబట్టిమనము వారిదేవాలయమునకు భక్తితో భగవంతుని పూజించుటకు పోయినచో మనయెడ ఆదేవాలయాధికారులగు సవర్ణులు చాలఆదరముతో ప్రవేశమిప్పింతురు—అనుఆశతో పోయినహరిజనులను భజనచేయరాదనితరుమగొట్టిన వారికెంతో ఆశాభంగముగా నుండును. అటువంటిది ౬ యేండ్లనుండి యెట్టిఆటంకము లేక భజనచేసికొన గలుగుచుండిన హరిజనులు నేడానాడు నిషేధింపబడుచో వారికి నిజముగా ఆగ్రహమే కలుగవచ్చును. ఎందువల్లననగా అంతకాలమునుండి వారనుభవించిన హక్కు నేడు ఊడగొట్టబడుచున్నదిగదా? ఇటువంటి చర్యలే మనహిందువులమధ్యనుండి అనేకులను యితరమతములలోపోయిచేరుటకు ప్రేరేపించినవి.

ముఱికివస్త్రముల విడచి పరిశుద్ధులై, పరిశుద్ధవస్త్రములతోవచ్చి భజనచేసికొన వచ్చునని నియమమేర్పరచిన యుక్తమగునుగాని, భక్తితో భగవంతుని సేవించుకొనవలెనని వచ్చిన సోదర మతస్థుని నలుగురువయోగించుచోటనుండి బెదరించి తరిమివేయుట యెంతహీనమైనదో గ్రహింపజాలని అగ్రజాతివారితత్వము సంస్కరింబడనంతవరకు హిందూజాతి నిర్భయముగనుండజాలదు

భావకవిత్వప్రశంస

క్రొత్త "కవిభూషణు"ని సమర్థనము

[స్వకీయ విలేఖరి]

మొన్నశనివారము సాయంకాలము ౬-౻ గంటలప్పుడు "ఆధునికకవిత్వము" అనువిషయమును గూర్చి క్రొత్తగా ఆంధ్రభారతీతీర్థము వారిచే కవిభూషణ బిరుదమునందిన ఉస్మానియా విశ్వవిద్యాలయప్రధానాంధ్రాచార్యులగు రాయప్రోలు సుబ్బారావుగారియధ్యక్షతన శ్రీఖండవల్లిలక్ష్మీరంజనంబి.ఏ. గారిచే ఉపన్యాసముచెప్పబడినసందర్భమున సుల్తానుబజారులోని కృష్ణదేవరాయాంధ్రభాషానిలయము జనులచే క్రిక్కిరిసిపోయెను. ఆసందర్భమున నేతృత్వమువ డి వి.యల్. నరసింహారావుగారి [illegible] పాత్రాభినయప్రదర్శనము యేర్పాటైయుండుటచే [illegible] బాయిమును [illegible] పలువురువచ్చియుండిరి.

మొదట బాలికలకిన్నెర పాతశాలబాలికలు యిరువురు ప్రార్థన గావించినతర్వాత శ్రీముత అదిరాజు వీరభద్రరావుగారు ఉపన్యాసకుని, అధ్యక్షుని సభికులకు పరిచయముచేయుచు భావకవులలోచేరిన ఖండవల్లిలక్ష్మీరంజనముగారి యుపన్యాసమునకు భావకవిత్వమునకు ప్రధానాచార్యుడగు రాయప్రోలు సుబ్బారావుగారు అధ్యక్షులుగనుండుట కెంతయు తగునని అధ్యక్షస్థానమలంకరించుటకు సుబ్బారావుగారిని కోరిరి. పిమ్మట శ్రీముత కృష్ణశర్మగారు బలపరచినపిమ్మట కవిభూషణులు అధ్యక్షపీఠమలంకరించి. మొదట ఖండవల్లిలక్ష్మీరంజనంగారిని సభికులకు పరిచయముచేసి వారినుపన్యసించగోరిరి.

లక్ష్మీరంజనంగారు ఉపన్యసించుచు ప్రబంధకాలానంతరమున తెలుగుకవిత్వమునందు సత్కవిత్వరచనశక్తి యెవ్వరి యేర్పడదాయెను; తర్వాత మళ్లీకందుకూరి వీరేశలింగంపంతులుగారువచ్చినతర్వాత కవిత్వమునకు నవనవోన్మేషము కలిగినదనియు చెప్పిరి. ప్రబంధకాలాంతమువరకు నవ్యకవిత్వము [illegible] సత్కవిత్వము పుట్టుటకు తగినయవకాశము లేకుండపోయెను. సత్కావ్యరచనకు కవియొక్క హృదయము నిర్మలముగానుండునట్లు. హృదయమునందు పవిత్రమైన ఆశయములు రేకెత్తించుటకు దేశములో గొప్ప మహోద్యమము లేవైనను యుండవలెను. క్రీస్తుశకపు ౧౬—౧౭ శతాబ్దములలో స్పెయిను యుద్ధము ఇంగ్లీషువారిలో దేశాభిమానమును తద్ద్వారా ఆత్మగౌరవమును పురికొల్పెను. అందుచే ఆకాలములో ఇంగ్లాండులో షేక్స్పియరు మొదలగు గొప్పగొప్పకవులు జన్మించిరి. భారతదేశమందు [illegible] పూర్వము ఆర్యులుత్తరమునుండి దక్షిణమువైపు ప్రసరించినకాలమున వాల్మీకిరామాయణము [illegible] ప్రబంధకాలానంతరము [illegible] మహోద్యమము లేమియు లేకుండెను. ఇప్పుడు మరల అట్టి ఉద్యమములవల్ల భావోద్రేకము కలిగి కవిత్వము ఆరంభమాయెను. [illegible] కారణమైనవో చూపుటకు ఉపన్యాసకుడు దువ్వూరి రామిరెడ్డి, విశ్వనాథ సత్యనారాయణగారల కవిత్వములనుండి ఉదాహరణలిచ్చిరి. విశ్వనాథసత్యనారాయణగారు ఆంధ్రదేశంలో యిప్పటిస్థితి ప్రాచీనాంధ్రవైభవమునకు పోల్చిచూచి, [illegible] యిప్పటిఆంధ్రదేశము మునిగిపోయిన బాగుండునని యొకపద్యము చదివెను.

నవీనకవిత్వములో కవిత్వగుణములున్నవా లేవా? ప్రాచీనకవిత్వములో యేమిగుణములుండెను? యని ప్రశ్నించుకొని యుపన్యాసకుడు తిక్కనగారి భారతమునుండి కీచకవధలో భీముని కోపోద్రేకమును వర్ణించుభాగమును చదివి [illegible] విషయములు చెప్పబడినవనిరి. [illegible] భూమినిచేర్చి తాళము వాయించుటను మనము ఊహించుకొనలేము) రాయప్రోలుసుబ్బారావుగారు ఒకపద్యములో ఆంధ్రుల తేజస్సు యింకను చావలేదు. [illegible] ఆంధ్రయువకుని హృదయము చీల్చిచూడగలిగినచో నది తెలియగలదని చెప్పియున్నారు. అదియు చదువబడెను.

కవియొక్క కర్మ కవిత్వం యెట్లుండును? కవులు సౌందర్యోపాసకులు, సత్యోపాసకులు; విరంచులు, [illegible] రిని ప్రార్థించుటకేమి సరియైనమార్గము

కవిత్వము నిర్వచించుటకు సాధ్యముకాని వస్తువని కొందరు చెప్పిరి. మొదట పింగళి లక్ష్మీకాంతముగారు కవిత్వమును గూర్చి కొద్దిగా చెప్పెను. తర్వాత పింగళి మూరనయ కొంతవిస్తరించెను. పుష్పములకు సౌరభమున్నచో యెట్లుండునో, కర్పూరమునకు సౌరభమార్దవములు చేరినచో యెటులుండునో కవిత్వమటులుండునని మూరన చెప్పెను. పింగళి లక్ష్మీకాంతముగారి కవిత్వనిర్వచనమును యింకను విస్తరించగలిగిరి.

కవిత్వము నిత్యనవ్యమైనది. ఆఫ్రికానాటకస్థను యిప్పుడు యేదోగుండెలు దడదడ కొట్టుకొనుచున్నట్లుండునని ఒక కవి చెప్పినాడు. కవిత్వముచే సాధారణవస్తువుకు యేదోమహాసౌందర్యము కలుగును. కొందరు కవులు యీప్రపంచమునే దాటిపోవుదురు. దీనిని దాటిపోవుట మరణముతో కటస్థము. హామ్లెట్ యను నాటకములో హామ్లెట్ నోటిగుండా షేక్స్పియరు మరణానంతరముపోవు అజ్ఞాతదేశములో యేమి యెట్లుండునో, యిక్కడికష్టములకన్న యెక్కువకష్టములుండునో యేమోయను భయము చూపినాడు. అభయము పింగళి లక్ష్మీకాంతముగారికి లేదని ఒకపద్యమును వారి కవిత్వమునుండి చదివి వినిపించిరి.

ప్రకృతివర్ణన ప్రాచీనకవులు చేసినారు, భావకవులుచేయుచున్నారు. రెండిటికి భేదముగలదు. ప్రాచీనకవులు ప్రకృతిని మానవులనుండి వేరుచేసి చూచుచు, భావకవి ప్రకృతితో తనను కలిపి చూచును. భావకవి ప్రకృతిలో లీనమై తనతో ప్రకృతిని అభిన్నముగా చూచును. భావకవి "కొమ్మలో కొమ్మనై, పూవులో పూవునై" యీప్రకారము ప్రకృతిని అనుభవించును.

ప్రాచీనకవితవారికి పాకము, ఆధునికకవితకే నెత్తెవంటిది. భావకవులకు ప్రకృతిభయంకరము గనున్నప్పుడును, అతి శాంతముగనున్నప్పుడును ఒకభేదముగ రుచించును.

భావకవులు ప్రకృతితో సానుభూతి జూపుదురు. చంద్రగ్రహణసమయములో చంద్రునికి ఆగ్రహణాచి హృదయము వ్యథించకా అటవిగములో పుట్టిన ఒకపద్యము యీ సందర్భమున బసవరాజు అప్పారావుగారి కవితనుండి చదివి వినిపించబడెను.

* * *

తర్వాత వి. రామారావుగారు రాయప్రోలు సుబ్బారావుగారిని గూర్చి ప్రశంసను వ్రాసి తెచ్చి చదివిరి. సుబ్బారావుగారు కవిత ఒకనాటి ఆంధ్రసాహిత్యమును నేటి ఆంధ్రజాతికి ప్రత్యక్షముచేయగలిగినదనియు, వారికవిత మనవంటివారికి తేలికపదములు పొందుపరచుకొనిపోగలిగినదనియు చెప్పిరి. ఆంధ్రత్వము ప్రకాశించుచున్న వారి యింకను యుద్యోగమున వర్ణించిరి.

* * *

తిరిగి ఆధ్యక్షులవారు యితరులెవరైనను మాట్లాడదలచినచో మాట్లాడవచ్చుననిరి. ఇద్దరు మాట్లాడిరి. అందు ఒకరు క్రొత్తగా వచ్చినవారే. డాక్టరు రామానందగారు ఒకరు భావకవిత్వమును గూర్చి ఏకీభవించలేక పోయిరి.

'ఎక్కడనో గానే వేయింతటకోట్లు' అన్నట్లు ఆధునిక కవిత్వము ఆను పేరుకు గాని భావకవిత్వము అను పేరుకుగాని అర్థమేమిటో తనకు సరిగ్గా తెలియుటలేదనివారనిరి. కవిత్వములో క్రొత్త పాతయను భేదములుండవనిరి. భావములేని కవిత్వమే కాదు, భావకవిత్వము అను పేరు అర్థహీనమనిరి. నేటి కవిత్వమునను ఉపన్యాసములు రాయప్రోలువారు మొదటకవులను చేసి వారినియాదిరితీసుకొనుటవచ్చినచో మనకు కావలెను. మాచిన చో అందులో భావమే ఉండునని విస్తృతముగా నుండవచ్చును. నికలసంగతులనెగ్గుటకొనునను యేదీ అర్థముగా వ్రాసినవారి వద్దనైనను వారినుండియైనను అర్థము తెలియవలెను. ఆధునిక కవిత్వమే నాటిదనిరి. తర్వాత ఖండవల్లి లక్ష్మీరంజనంగారు ప్రాచీనకవిత్వము అబ్జెక్టివ్, ఆధునిక కవిత్వము సబ్జెక్టివ్ అని చెప్పిన భేదమును విమర్శించుచు ఈభేదము అయుక్తమనిరి. ఏదోవిషయమును గూర్చియేకభావములు పుట్టునప్పుడు అభావములు విషయము అబ్జెక్టు కాదా. అప్పుడు పరికవిత్వమంతయు అబ్జెక్టివ్ కాదా, ఒకటిసబ్జెక్టివ్ ఒకటి అబ్జెక్టివ్ అనే భేదమెట్లు అనిరి. విజయనగరములో పుట్టిన భావాలను కవియంజకమునకు విమర్శమను భాష నుపయోగించి చెప్పిన కవిత్వమే కవిత్వమనిరి. అట్టి కవిత్వము మున్నుప్పుడు భావకవిత్వమను దానిలో లేదనిరి.

శివశర్మానందగారు ఉపన్యాసము నిచ్చుచున్నప్పుడు మధ్యలో లక్ష్మీరంజనంగారు తమయొకవిమర్శనను ప్రత్యుత్తర మునిచ్చుటయు, ఉపన్యాసము కంఠకమునుపరింతమెద్దతేసి తెలియుటమెట్టుకొంటయు, భావకవులు మనదేశమందు

సభాదీయు—యిరవన్నియు గొప్పవాసన్నమునకు భావకములు కాగా నభినలు కలుగుచుండ తోక్కులనునట్లుండిరి.

* * * * *

రాయప్రోలు సుబ్బారావుగారు తమకుపసంహారోపన్యాసములో భావకవిత్వమునుగూర్చి చేసిన ఆక్షేపణలకు సమాధానములనిచ్చిరి.

మొట్టమొదట ఈ భావకవిత్వమును నవ్యకవిత్వమని, ఆధునికకవిత్వమని వ్యవహరించుట యుక్తమని సుబ్బారావుగారి అభిప్రాయమైయుండెను. తర్వాత కొంతకాలమునకు వారి శ్రోత్రియ రాజుగారు భావకవిత్వము అను వ్యవహారమే బాగున్నదని చెప్పినవాదము తమకు నచ్చెననిరి. కొంతటియు ఏమంతయుగా తాము భావులలో చేరవలసి చేయునిరి.

భావంలేనిది కవిత్వంకాదు కదా. మరి భావకవిత్వమనిప్రత్యేకముగ చెప్పుట యెట్లుపొసగెనుఅనుశంకకుసమాధానమిచ్చుచు, చంద్రునిచేకథా చంద్రిక, సూర్యునిచంద్రిక కూడాయుండునా — హరిచంద్రచంద్రికఅను శిష్టప్రయోగము లేదాయనిరి. అటులే "మదిలోనూహించి" యనినప్పుడు మదిలోనూహించక యిక్కడెలోనూహింతురుగా? అందువలన మదిలోనూహించియనియనుట తప్పుయని బాలుని యడిగిరి. అటులే భావకవిత్వమునుపదమున్నదానదనిరి.

భావకవిత్వమందు కవియొక్కహృదయమే ప్రధానమనిరి. కవియొక్క సొంత భావములను వ్యక్తముచేయును కవిత భావకవితయనిరి.

తర్వాత ప్రాచీనకవిత్వము ఆబ్జెక్టివ్, ఆధునికకవిత్వము సబ్జెక్టివ్ అనుభేదమునుగూర్చి చెప్పుచు, డాక్టరు శర్మానందగారు ఆట్టిభేదము లేకపోలేదనిగాని, అచట్టచాలా తార్కికముగాని, తమయభిప్రాయములో ఆట్టిభేదము లేకపోలేదనిరి. వస్తువును దూరమునుండిచూచి వర్ణించుటయొకటీ. వస్తువులలో తాను అంగమై అంగుని లీనమైపోయినట్లు అనుభవించినట్లువర్ణించుట వేరు అని అభిప్రాయమును బట్టి లక్ష్మీరంజనంగారు క్రమముగా అబ్జెక్టివ్ సబ్జెక్టివ్ అనుభేదము చేసిరని తాము తలచుచున్నామని సుబ్బారావుగారు చెప్పిరి. అబ్జెక్టివిటీ సబ్జెక్టివిటీఅనునది ప్రతికవిత్వములోనుండునను అబ్జెక్టివిటీకంటే సబ్జెక్టివిటీకి విశిష్టత్వమదియే ప్రాధాన్యమనిరి.

తర్వాత భావకవిత్వంఅర్థమేకాదని ఆక్షేపణకు సమాధానమిచ్చుచు, తామిప్పుడు బయలుదేరిన కవిత్వమంతయు యాదర్శప్రాయముగ నున్నదనిగాని, అది చిరకాలము నుండునని గాని తాము చెప్పుటలేదనియు, కొంతకాలమాత్రమున మొదలుపెట్టగానే అందులో యేమిలేదు, పట్టి చెత్తయని తోసివేయుటతగదనియు, ఇదంతయుపట్టి చెత్తయను వల్లిపారియనుట్లో ప్రారంభించువారని యున్నది గమనించవలెనియు, కవిత దోవ దాక మూలప్రకారము లేని పక్షముగ కవిత్వము చదువువానికి అంతకొద్దియో గొప్పయో రసముద్రేకించినట్లు, భావకవులు యితరకవిత్వములు వ్రాయుచున్న కాలమున కనుములలోగాని మాయింత్రపాలగాని తమ రసములలో ఛాయలు లేకపోలేదనియు, యొక్కడ యేనాడు వేయిలేనో బాగుగా పరిష్కృతమగు కవిత్వమునకు చేరియుండునో తెలియునట్టి నేటికాలపు యాపదములయా యామనో భావమును వ్యక్తముచేయుటకు సమర్థములు—కవిరమణమనోహరములు అని యెంచి చేకెక్కువ విలువయని తెలియుటయే కవిత్వమువ్రాయుటయని—సుబ్బారావుగారు చెప్పిరి.

భావకవిత్వములో విలక్షణమేమి అనువిషయమును గూర్చిన శంకకు సమాధానమిచ్చుచు సుబ్బారావుగారు మొదట రసానుస్వారములు పడలటమునుచేసి కాదని కొందరాక్షేపించుదురని, అవియేమియు అంతపదిలేవు. భాషలోవాటికి స్థానముకూడన్నదని తనయభిప్రాయమనిరి. అర్ధానుస్వారమును ఉచ్చరింపలేము. దానివలన అర్థములో భేదముండునా అంటే ఉచ్చరించవలెనని దానికి అర్ధానుస్వారము ఉండియుంతఅర్థము నిఘంటువనిరి.

తామున్నప్పుడు యొక్క పద్యములో రసకాసాహిత్యకలకు ఉపమానములనుగూర్చి ఒకరు ఆక్షేపించిరనియు. ఆదిపుత్రులు ఏమైనసూచించవలెను అని చెప్పుటలేదని ఆక్షేపించినచో పరకిమాట చేరవలెను, ఆవుపమానో మేయమును సాధారణధర్మములు వున్నవాలేవాయని పూర్తిగాలోచించి ఆకవిత్వము బాగున్నదిలేనిది చెప్పవలెననియు చెప్పిరి. పూర్వాకవులమార్గమున్ దేశ మనుబంధించవలదనిరి. మనలు స్త్రీకిపోట్లు అందముగనుండు నిరీక్షణ సాహిత్యరేఖలు అట్టియుండుగ సంతసనిరి. ఇక్కడైవారికొన్నియుదాహరణములిచ్చిరి.

తర్వాత తమకవిత్వంలో స్త్రీని కామమునభావంతో గాక మాతృభావంతో గ్రహించుచున్నారని, ఇంతకుముందుదా

నాయిక స్వస్త్రీయా, పరస్త్రీయాఅని యడుగగా అందరినుచవ్వీరి సుబ్బారావుగారు స్వస్త్రీ పరస్త్రీయనుభేదము లేకసామాన్యముగా స్త్రీయనియు, స్వస్త్రీయందుకూడ మాతృభావము చెప్పవచ్చుననియు, తానెప్పుడుకూడ జన్మించవలెనుటయు ప్రమాణము లేదుకావున ఒకప్పుడు స్వస్త్రీయందు మాతృభావమున్నదనియు సమాధానమిచ్చిరి. ప్రాచీనకవులు స్త్రీపైకామభావమే ప్రధానముగా పెట్టుకొనిచూచిరనియు, యదియనర్థమని తాను చెప్పుటలేదనియు, కొందరికి యట్టిభావము యుత్సాహకరముకాదనియుచెప్పిరి.

ఇంకొకటి భావకవిత్వలక్షణము. రూపకము లోనివి నిజమైనవని పిలుచుచున్నదియను భావమును సుబ్బారావుగారు ఒకపాటచెప్పియున్నారు. ఆభావమును పెంచుట చెప్పరాదుయనియు ఆడిగి. ప్రాచీనులు చెప్పలేదని తెలుసుకొన్నదని వలదనిరి. రూపకమునుపొసగునాసానగదాయనిరి. తర్వాత నుపయోగించుటకు సుపదప్రయోగము చేపాడుదురు. రూపకమునుచూచి తమ యొందుకకొరవాలదనిరి. "గంగాయాంఘోషః" యను వానిచే గంగలో గొల్లపల్లెయని గాక గంగాతీరమునగొల్లపల్లియని అర్థ వాక్యమే యున్నదనుటలు తెలికొనవలెనని యడిగిరి. తమయభిప్రాయంలోనట్లు కొరవదనిచెప్పిరి.

తుదకు భావకవులనుదేశించి యిప్పటియాక్షేపణలచే భావకవులు బెదరుకొని కవిత్వమును వ్రాయుట మానవలదని, పరిశీలనయు ఛందస్సూత్రమే "కాలవంతమునే, దేశమంతమును" యోసుకొని యొకనాడైనను తమకవిత్వమును మెచ్చుకొనువారు పుట్టకపోరను విశ్వాసముతోనే ప్రకటనముచేయుచుండవలెననియు చెప్పిరి.

* * * *

తర్వాత పిరక్షుదరావుగారు ఉపన్యాసకులకును, యాధ్యక్షులకును, తర్వాతవారుప్రారంభించి ప్రదర్శింపనున్న డి. వి. ఎల్. నరసింహారావుగారికిని కృతజ్ఞతలకొసిరి.

సీతాపహరణమను ప్రదర్శనముప ప్రదర్శనముతో కార్యక్రమము ముగిసెను.

న్యాయస్థాన వార్తలు

పోలీసులచర్యను లాహోరు హైకోర్టు నిందించుట

"రంగీలాపంజాబు పుస్తకకేసు" అను కేసుయొక్క విచారణలో నేరస్థుడగు ఇంద్రపాలుచేసిన అప్పీలును లాహోరు హైకోర్టు న్యాయమూర్తులగు మన్రోగారును రంగీలాలుగారును పరిష్కరించుచు ఇంద్రపాలు నేరస్థుడేనని అంగీకరించిరి. గాని, ఆనేరమునకు మరణదండన అనవసరమనియు, యావజ్జీవ ద్వీపాంతరవాసము చాలునని యుచెప్పి, మొదట విధించబడియుండిన మరణదండనను యావజ్జీవ ద్వీపాంతరవాసశిక్షగా మార్చిరి.

తుదకు పోలీసుల చర్యపై రిమార్కు చేయుచు "కేసు న్యాయస్థానములో వదుకొలకు పోలీసులు తాము విచారణచేసి కనుగొనినదాని కనుగొనబడినట్లు నిజముగ న్యాయస్థానములో తెలుపుటకు యిష్టపడవలసినవిలన యీకేసుయొక్క ప్రథమవిచారణయు, యిప్పటి విచారణయు నాగాగందరగోళముతో యింతఆలస్యముగ ముగియవలసివచ్చెను. గొప్పబాధ్యతగల అధికారులుతమ విశ్వాసముయువవాదమును సమర్థించుకొనుటకై న్యాయస్థానములో దొంగప్రమాణము చేసిరని వ్రాయుటకు మాకు వచ్చుటకు చాలకష్టముగనున్నది" అనిరి.

నారిమన్ గారి విజయము

ఇదివరకు నారిమన్ గారు తమమోటారును ఫీజుకట్టి రిజిస్ట్రేషన్ చేయించుకొననందుకు బొంబాయిపోలీసువారు వారిపై పెట్టినకేసునందుకు కినమయినజుల్మానా అంగీకరించవలసియుండినందున మొదట విచారణచేసిన మేజిస్ట్రేటుచే బొంబాయిహైకోర్టువారికిని విచారణకై పంపబడియుండెను.

ఇట్లు యీకేసు బొంబాయి హైకోర్టువారికి పంపబడిన తర్వాత బొంబాయిప్రభుత్వమువారు మోటారు రిజిస్ట్రేషన్ ఫీజువిషయమయిన శాసనమును సవరింపదలచిరి. నారిమన్ గారికేసులో యేయేవిషయములు చర్చకువచ్చెనో, ఆయేయేవిషయములనుగూర్చి సంశయనివారణకై మేజిస్ట్రేటుచే హైకోర్టువారికోరబడిరో అసంశయనివారణము శాసనసభలో యీవ్యవహారణకోగలదనియు అందువలన శాసనమును సవరణప్రతిపాదించుట యుక్తమనియు చెప్పి బొంబాయి ప్రభుత్వమువారు సవరణచిత్తుమునగెజెటులో ప్రచురించిరి. ఈవిషయము విచారణ బొంబాయిహైకోర్టులో విచారణలోనున్నప్పుడు ఆకేసువిషయమునుగూర్చి యింకొకరుచర్చించుట తగదనియు, అందువలన శాసనసభాధ్యక్షుడు సవరణచట్టమును చర్చకుతెచ్చుటకు అనుమతినియ్యజాలవన్నవని యు అనలవేసలు ఖానును తెలిపినవారు తలచుచుండిరి. ఆఖరుకు బొంబాయిప్రభుత్వమువారు పోలీసువారిని నారిమన్ గారిపై తమకేసును ఉపసంహరించుకొనుడని కోరినందున పోలీసువారిపక్షమున పబ్లిక్ప్రాసెక్యూటర్ గారు కేసునుఉపసంహరించుటకు అనుమతికోరుచు జూలై ౧౧వ తేదివాడు బొంబాయి మూడవప్రెసిడెన్సీ మేజిస్ట్రేటుకోర్టులో దరఖాస్తుపెట్టెను. బొంబాయిశాసనసభవారు ప్రభుత్వమువారు ప్రకటించినసవరణచట్టమును విశారించుచో మరల ప్రభుత్వమువారు తనపై యీకేసుపెట్టి సాధింపగలరుకొబట్టి తామప్రభుత్వమువారు కేసునుఉపసంహరించుకొనుటకు అంగీకరింపజాలనని నారిమన్ గారనిరి. అయితే పబ్లిక్ప్రాసెక్యూటర్ గారు నారిమన్ గారివాదములో బాలసారమున్నదని అంగీకరించినందున నారిమన్ గారు తుదకు కేసుఉపసంహారమునకు అంగీకరించిరి. మేజిస్ట్రేటుగారు ఉపసంహారమునకనుమతించి హైకోర్టువారికిగా పంపిన ప్రారణను వాపసుతీసికొనెదమనిరి. నారిమన్ గారు నేరమునుండి విడుదలయైరి.

ది తెలుగుటాకీస్ లిమిటెడ్

మదరాసు, జూలై ౧౧

నేటిదినము ది తెలుగుటాకీస్ లిమిటెడ్ వారి కార్యస్థానము తాత్కాలికముగా మదరాసునందలి 1/4 ఉద్మెకోర్టులోని ప్రజామిత్రకార్యాలయమున ప్రారంభోత్సవము కావింపబడినది. శ్రీశ్రీశ్రీ చల్లపల్లిరాజావారు ఈకంపెనికి ప్రధానపోషకులుగా (Patron) నుండుటకు దయతో నంగీకరించిరి. కంపెని విఖ్యాతులను శాస్త్రవేత్తలును స్టూడియో నిర్మించుటకు బెజవాడలో సాంకేతికావ్యంతరములుండగలవని ఆలోచించుచున్నందున దానినిగురించి విశ్వశాస్త్రీ ప్రాయసుడవు రాసెను సంస్థాపకులు కంపెనిరిజిష్ట్రేషనుకు సంబంధించిన నియమములు, నిబంధనలు తయారుచేయుటలో తీవ్రముగా నిమగ్నులైయున్నారు ఈకంపెనివివరములు తెలిసికొనగోరువారు క్రిందివిలాసమునకు ఉత్తర ప్రత్యుత్తరములు జరుపవలయును.

"ది తెలుగుటాకీస్ లిమిటెడ్,

1/4 ఉద్మెకోర్టు, మౌంటురోడ్డు, పోస్టుమదరాసు"

కూతురిచే తండ్రిపై మానసష్టపు దావా

రామాచారి యనువరదు బ్రాహ్మణుడు. అతనికి కాంతిమతియను కూతురు. వీరిరువురికిని మధ్య వ్యాజ్యము నడచుచుండెను. ఆసందర్భములో రామాచారి దాఖలుచేసిన ఒక స్టేట్మెంటు కాంతిమతిశీలమునకు దూషణగానుండెను. అందువలన కాంతిమతి తనతండ్రిపయి తిరునెల్వేలి జాయింటుమేజిస్ట్రేటుకద్ద మానవష్టపుదావా తెచ్చెను. ఈఫార్జరీ దావావిచారణ పూర్తికాగా రామాచారికి రూ 30౦ జుల్మానా, అదిచెల్లించనిచో ఉ.వారములపైన శిక్షగా విధించబడెను.

సినిమా వార్తలు

ద్రౌపదీవస్త్రాపహరణం

బెజవాడలో నూతనముగా నెలకొల్పబడిన బీసనస్యతి టాకీస్ లిమిటెడ్ వారు విద్వత్కవి మల్లాది అచ్యుతరామశాస్త్రిగారిచే రచింపబడిన ద్రౌపదీవస్త్రాపహరణమును తెలుగుటాకీగా తీయుటకు చేయుచున్న ప్రయత్నములు కొనవచ్చినవి. కొల్హాపూరునందలి "కొల్హాపూరు సినిటోను"లో కొలది దినములలో షూటింగు ప్రారంభించబడును. ఆంధ్రదేశమునందలి సుప్రసిద్ధనటులు పెక్కురిచిత్రమున పాల్గొనుచున్నారు. దొమ్మేటిసూర్యనారాయణ, వెల్లంకి వెంకటేశ్వర్లు, మాధవపెద్ది వెంకట్రామయ్య, పెల్లూరు నాగరాజరావు, ఒంకర్ణ షణ్ముఖి, వేమూరుగగ్గయ్య కంపట్ట సుబ్బారావు ప్రఖ్యాతులగునటులు, ప్రసిద్ధపాత్రధారణమునకై బుక్కుచేయబడినారు. ద్రౌపదీనాటకమున విఖ్యాతపాత్రధారులగు మరికొందరు సుప్రసిద్ధనటులును, స్త్రీపాత్రములకు ఆంధ్రదేశ ప్రసిద్ధులగు నటీరత్నములనుకూడ ఈచలనచిత్రమునచేర్చుటకు తీవ్రప్రయత్నములు జరుపబడుచున్నవి. ధనవ్యయమును లెక్కచేయక మయసభ, రాజసూయాదిఘట్టములు యథాశాస్త్రీయముగా ప్రదర్శించుటకొరకు ఆయిన సెట్టింగులు తయారుచేయబడుచున్నవి. సామంతరాజులు సమ్రాజుని సార్వభౌమత్వము నంగీకరించుపట్టునను, సామంతరాజుల రాజసూయయాగమునకు కరుకొంచుఘట్టములలోనుప్రదర్శితములయిన రాజపరిభవములన్నియు ప్రదర్శించుటకు కొల్హాపూరుమహారాజావారు సర్వసహాయము చేయుచున్నారు. కంపెనివారుకూడా వ్యయప్రయాసలు సరకుచేయకుండ దానిని సర్వాంగసుందరముగా ప్రదర్శించు ప్రయత్నములు చేయుచున్నారు.

హింసవులకు గాంధిమహాత్ముని ఉపదేశము

ఎదిరించు ముసల్మానులతో మెలగు టెట్లు!

జాతీ రాతకేదివాడు బెజవాడనుండి పంపబడిన యున్నైటెడ్ ప్రెస్సువార రొకటి క్రిందివిధముగ నున్నది. ఇది ఆలస్యముగ చేరుటచే యిప్పుడు ప్రకటింపవలసి వచ్చెను:—

ఆంధ్ర దేశమందొక గ్రామములో హిందూముసల్మానుల సంఘర్షణను, అందు ఆగ్రామమందలి ముసల్మానులు అవలంబించియున్న ‹కయ్యమునకై కాలుదువ్వు› వైఖరిని ఒక కాంగ్రెసువాది గాంధిమహాత్మునకు వ్రాసినయొక జాబులో వర్ణించి, కర్తవ్యమునుగూర్చి మహాత్ముని సలహాను కోరెను. అంతు మహాత్ముడిట్లు జవాబువ్రాసి పంపెను:-

ప్రియమిత్రమా,

నివు వర్ణించినస్థితి చాల విచారకరముగనున్నది. అక్కడివారికి ముసల్మానుసోదరులవలని భయమున్నచో కాళ్లుచేతుల నుపయోగించి ఆత్మరక్షణ గావించుకొనుట వారికి అన్నివిధముల హక్కుగలదు. అట్లు ఆత్మరక్షణ చేసికొనకుండుట పిరికితనమగును. అటువంటి పిరికితనము ఒక విధమైన దౌర్జన్యమే. అది బహిరంగముగ ఆయుధములతో చేయు దౌర్జన్యముకంటె యెక్కువ దూషితమైనది.

భిన్నమతస్థుల వివాహమునకు శాసనము

తిరువాన్కూరులో స్త్రీలకు యెక్కువ హక్కులు

తిరువాన్కూరు సంస్థానములో శాసనసభ్యుడగు కొత్తూరుకృష్ణపిళ్లెగరు ‹‹సివిలు వివాహశాసనము›› అనుపేర నొకశాసనమును చేయింపదలచి చిత్తును తయారుచేయగా దాని శాసనసభలో చర్చించుటకు దివానుగారు అనుమతినిచ్చినారు.

తిరువాన్కూరుసంస్థానములో విద్యచాల యెక్కువగా వ్యాపించినందువల్లను, వ్యక్తిస్వాతంత్ర్యము యెక్కువ నున్నందువల్లను ఒకతెగవారును ఇంకొకతెగవారును వివాహసంబంధముల గావించుకొనుట సంభవమగుచున్నది. కాని అట్టి వివాహములను యిపుడుండు యేశాసనముగాని అంగీకరించుట లేనందువల్ల అట్టి వివాహములకు కష్టములు కలుగుచున్నవి. అట్టి కష్టములను పోగొట్టుటకే యీశాసనము తలపెట్టబడినది,

ఈ శాసనముచిత్తులో రెండుభాగములున్నవి. ఒకభాగము వివాహమునకును తద్విచ్ఛేదమునకును సంబంధించినది. రెండవది ఆస్తివారసత్వమునకు సంబంధించినది. వివాహమునకు సంబంధించిన భాగములోని క్లాజులు ‹ఇండియన్ స్పెషల్‌మారియేజిఆక్టు›అను శాసనమునుండి గ్రహించబడినవే. అయితే స్పెషల్‌మ్యారియేజి ఆక్టులో వరునివయస్సు ౧౮ యేండ్లును వధువు వయస్సు ౧౪ యేండ్లును ఉండవలయునని యుండ, యీక్రొత్తచిత్తులో వరునికి ౨౧ యేండ్లును, వధువుకు ౧౮ యేండ్లును ఉండవలెనని విధించబడినది. సమిష్టికుటుంబములోనుండు వారెట్టి వివాహము చేసికొని అందుండి వేరుపడుటకుకూడ యీశాసనములో యేర్పాటు చేయబడినది. ఇట్టివివాహములను చేసికొనుటచే తమవర్ణమునుండియు, మతమునుండియు వెలివేయబడునను భయముగలవారలకు యీశాసనముచే రక్షణయొసంగబడుచున్నది. ఆస్తికి వారసత్వము విషయమున యీచిత్తుశాసనము స్త్రీపురుషభేదము చూపుటలేదు, భార్యను, మైనరుపిల్లలను పోషించు బాధ్యత భర్తపైననే యుంచబడినది. ఆస్తికి పితంతువున్ను అమె బిడ్డలును సమానముగా భాగస్థులగుదురు. కొడుకులు కూతుండ్లుఅను భేదములేదు

సివిల్‌సర్వీస్ తరగతినిబంధనల సవరణ

హైదరాబాదు సివిల్‌సర్వీస్‌తరగతి నిబంధనలను సవరించిన ప్రకారా (౩-) ib,లో ఇదివరకు అభ్యర్థి తండ్రి ఈరాష్ట్రములో ౧౫సంవత్సరములవున్నతరువాత స్థిరమై ఇక్కడ నేనిలువను, తనముఖ్యస్థానముగను బోవుఅభిప్రాయముసు విడుచున”యనియుండె, ఆ మాటలలో ప్రభుప్రగారు అజ్ఞవలన ఈక్రిందిమాటలు ఎక్కువచేయబడినవి: ‹‹దానిలో ఖరారుగా దరలిసితున్నది.”

హిందువులకు సైనికశిక్షణ పాఠశాల

డాక్టర్ మూంజీగారు హిందూ బాలురకు సైనికశిక్షణము నిప్పించుటకై దలపెట్టినప్రణాళిక పూర్తియైనది. ఇందుకై యేర్పడిన సంఘమొత్వరలో రిజిస్టరుచేయబడును. నాశికలో యీపాఠశాలను యేర్పరతురు. ఈపాఠశాలకు విరాళములనుసంపాదించుటకై డాక్టరుమూంజీగారు సంచారముచేయుచున్నారు. వారికివసూళ్లు మంచిగా లభించుచున్నవి. ముఖ్యముగా మహారాష్ట్రసంస్థానాధిపతులు యెక్కువ తోడ్పడుచున్నారు. పూనాలో ప్రకాష్ శేటుగారు యిందుకుగాను ఒకలక్షరూపాయలను యిచ్చియుండిరి.

శాంతినికేతనముచే గ్రామోద్ధరణము

రవీంద్రనాథఠాకూరుగారు స్థాపించిన విశ్వభారతియ సంస్థకు అనుబంధముగ నొక గ్రామోద్ధరణ సంస్థగలదు. ఈ గ్రామోద్ధరణ సంస్థలో గ్రామక్షేమకార్యములొకటి గలదు. అందు చిన్న ద్యకాఖలాల ముఖ్యమైనది. గతయేడులో శ్రీనికేతనమందు ఒకకేంద్ర ఔషధశాల స్థాపించబడెను. తర్వాత దానిచుట్టునున్న గ్రామములలో గల గ్రామోద్ధరణసంఘములును ఆరోగ్యసంఘములును లేచినవి. కేంద్ర ఔషధశాలనుండి ఆరోగ్యసంఘములలో సభ్యులుగానుండినవారికి మందులును వైద్యసహాయమును అందజేయబడుచుండును. ఆరోగ్యసంఘములను చూచి చుట్టుప్రక్కల గ్రామస్థులు ఒకరికొకరు సహాయులై గ్రామాభివృద్ధి గావించుటకు నేర్పుకొనినారు. చిన్నచిన్న యడవులను కొట్టివేయుటలోను, గుంటలను పూడ్చుటలోను, చెఱువులను శుద్ధిపరచుటలోను, మురుగునీటికాలువలను యేర్పరచుటలో గ్రామస్థులుచాల తోడ్పడిరి. ఇంతేగాక గ్రామస్థులే కొన్ని రోడ్లను వేసిరి. వైరశనిర్మూలన చెఱువులపూడికను త్రవ్విరి. కఱవుకాలములలో నుపయోగించుటకై ధాన్యనిలవయుంచుటకు ధర్మగోళములను యేర్పరచిరి. యనేకప్రాథమిక పాఠశాలలుకూడ నిర్వహించబడుచున్నవి.

శాంతికై ప్రపంచ కాంగ్రెసు

రానున్న నవంబరు ౧౧౯౬ తేది యూగోస్లావియా యొక్క ముఖ్యపట్టణమున ప్రపంచశాంతి కాంగ్రెసుసమావేశము కాగలదు. అసంఘముయొక్క ఇనిషియేటివ్ కమిటీ ప్రారంభోపసంఘము, లోచేరి పనిచేయుటకు యిండియాదేశపక్షమున గాంధిమహాత్ముడు, రవీంద్రనాథఠాకూరు, నెహ్రూ జవహరలాలు, రామానందఛటర్జీ — నంగీకరించిరి.

నిరుద్యోగులకు పనికల్పించుటకొక పద్ధతి

వైట్జాపనిమాపము అమెరికాలో నిరుద్యోగులకు పనికల్పించుటకు బోర్డు అఫ్ సోషల్ వెల్ఫేర్స్ (సంఘసేవా మండలి) యను సంఘమొక క్రొత్తవిధమైన యేర్పాటునుపయోగించునో పరిశీలించుచున్నది. దీనిప్రకారము నిరుద్యోగులు తమకు కావలసిన వస్తువులను తామే తయారుచేసికొందురు, యట్లుతయారుచేసిన వస్తువులను అమ్ముటలేదు. కూలి క్రింద వేనవన్నియు వస్తురూపమునగాని పనిరూపముననగాని చెల్లించబడునే కాని నాణెములుపయోగించబడవు ఇట్టిపద్ధతి ఉపయోగకరమగునా కాదాయని పరిశీలించుటకు సంఘమునకు లాస్టుమెన్ఫండు గారు ౩౦౦౦౦ పౌనుల విరాళమును యిచ్చిరి.

అఖిలభారత పత్రికాసమ్మేళనము

వచ్చు సెప్టెంబరు నెల ఆఖరున గాని లేక అక్టోబరునెల మొదటివారములోగాని కలకత్తాలో జరుగనున్న అఖిలభారతపత్రికాసమ్మేళనమునకు అధ్యక్షతవహించుటకు శ్రీ వై. చింతామణిగారు అంగీకరించినారు.

యువతులచే వెట్టిచేయించు శాసనము

జర్మనీలో హిట్లరుగారి నియంతృత్వమున చేయబడినటువంటి శాసనము యువతీయువకులచే ఉచితముగ పనిచేయించుటకు అధికారమునిచ్చుచున్నది. ఈపనికికూలిగాని మతిరొట్టెప్రతిఫలముగాని యీయబడుటలేదు. ఇంతవరకు యీప్రకారముగ యువకులచే కాలువలు త్రవ్వించబడినవి, సాగుబడిక్రిందలేని భూములుసాగుచేయించబడినవి. ఈపనులన్నియు నిర్బంధముగ పనిచేయించనిచో ద్రవ్యము లేనికారణముచే జరుగకుండెడివి. యువతులవిషయమున శాసనమును అమలుపరచుటకు నిబంధనలింకను పూర్తికాలేదు.

మరికొన్ని శాసనములుకూడ చేయబడినవి. వాటిలో నొకటి జర్మనీలోనుండు విదేశీయులు కొన్నిపనులను ప్రభుత్వమువారిఆజ్ఞానుసారము నిర్బంధముగ చేయవలెనని విధించుచున్నది. అపని యెటువంటిదో తెలియుటలేదు.

స్త్రీపులినిచంపుట

అస్సాములో ఇజ్ నేర్ అడవిలో మాఘ్రాబీ యను పేరుగల ఆదేశీయురాలగు స్త్రీ అడవిలో కట్టెలుకొట్టుచుండగా ఒకపులి ఆమెపైకి వచ్చెను. యప్పుడామె తనకుకొట్టిన కట్టెలుకొట్టుగొడ్డలియు తప్పితేదియులేదు. ఆమె ధైర్యముతో ఆచిన్నప్వల్ప సహాయసంపత్తితోనే ఆపులిని చంపెనని యు, పిమ్మట దానికళేబరమును తనయూరికితీసికొనిపోయి బహుమతి పొందెననియు జూలై ౧౦ తేదివాడు రంగూనునుండి వెలువడిన "యునైటెడ్ ప్రెస్సు" వార్త వలన తెలియుచున్నది.

విప్లవాందోళనోద్యమమింకను చురుకుగానున్నది

బెంగాలు గవర్నరుగారి అభిప్రాయము

విలింగ్డను గారు వైస్రాయిగా వచ్చినదిమొదలుకొని నిర్బంధవిధానము ఇర్విను గారికాలములోకంటె అతీవ్రముచేయబడెను. బెంగాలులో విప్లవాందోళనోద్యమమును గుడిచివేయవలెనని యెన్నెన్ని నిర్బంధశాసనములో చేయబడెను. యెంతెంతనిర్బంధచర్యలో అవలంబించబడెను. ఇట్టిది ప్రారంభమైనాలుగేండ్లు ఆయినది. ఇప్పటికిని విప్లవాందోళనోద్యమమింకను చురుకుగానున్నదనియు, ఆయుద్యమము చేచాలనష్టము కలుగుచున్నదనియు బెంగాలుగవర్నరుగారే మొన్న జూలై ౧౨వ తేది డక్కాలో పోలీసులపెరేడులో ఉపన్యసించుచుచెప్పుకొనిరి. ఇప్పటిపరిస్థితి రెండుమూడేండ్ల క్రిందటికంటె బాగున్నను, విప్లవాందోళనమును రాజకీయ సాధనముగా గ్రహించుతత్వము మానబడువరకు ప్రభుత్వమువారు యిట్టికఠినచర్యలే అవలంబించుచుందురని గవర్నరుగారుచెప్పిరి పోలీసువారు రహస్యముగాపనిచేయు విప్లవాందోళకసంఘముల నుకనుగొని చెదరగొట్టుటకు ప్రయత్నించుచునే యుండవలెననియు, ప్రజలుకూడ తోడ్పడవలసినదనియు వారుచెప్పిరి విచారణలేకుండ జైళ్లలోనుంచబడినవారినుండి జమానతుతీసికొని వారేమైనసువృత్తి చేజేసింపుచు సత్ప్రవర్తనులుగ నుండునట్లు వారిని వదలుటకు వీలగు ఉపాయమునుగూర్చి ప్రభుత్వమువారు ఆలోచించుచున్నారని గవర్నరుగారుచెప్పిరి.

జమీందారీలను యెత్తివేయుట

దక్షిణ భారతీయ వ్యవసాయక కార్మికసంఘము యొక్క తీర్మానము

జూలై ౧౧వ తేదీనాడు దక్షిణభారతీయ వ్యవసాయకకార్మికసంఘము కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి అధ్యక్షతన మదరాసులో సమావేశమై చేసినతీర్మానములలో కొన్ని ఎట్లనగా: జమీందారీలు యెత్తివేయబడవలెననియు పన్నుభారములో నూటికి ౨౫వంతున తగ్గింపులపైబడునట్లు పన్నుపంపకమవలెననియు, విద్యకై ఖర్చుపెట్టబడుచున్న దానిలో నూటికి ౨౫వంతున వ్యవసాయకులలోను కార్మికులలోను విద్యాభివృద్ధికై ఖర్చించవలసినదనియు కోరుచున్నది.

ఇండియా ప్రభుత్వము లండనులో అప్పుచేయుట

ఇండియాప్రభుత్వమువారు ఇంగ్లాండులో ఒకకోటి పౌనుల ఋణముచేసినారు. దీనికినూటికి సంవత్సరమునకు ౩ పౌనులవంతునవడ్డియివ్వబడును ఋణముజారీచేయుధర ౯౭ పౌనులు. ఈఋణము నూటికి ౬వంతున వడ్డీతో ఆక్టోబరులో యిండియాకు తీర్చివేయవలసిన ౧౯౩౬—౩౭ బాండ్లనుతీర్చివేయుటకై చేయబడినది. అనగా ఇదివరకుయిండియాలో చేయబడిన అప్పును తీర్చుటకై యిప్పుడులండనులో అప్పుచేయబడినదన్నమాట.

ఇట్టి అప్పువిషయమై లండనులో ప్రకటించినకర్యాక అప్పులివ్వువారినుండి మొత్తమునగ్రహించుటకు జూలై ౧౫వ తేదివాడు పట్టికప్రారంభించగానే కావలసిన ఋణమునకు ప్రకటించిన మొత్తము పరిపూర్తియైనది.

కాంగ్రెసు కార్యనిర్వాహకసభ సమావేశము

ముఖ్య విషయముల చర్చ

కాంగ్రెసు కార్యనిర్వాహకసభ వార్ధాలో జూలై ౨౭, ౩౦వ తేదులలో సమావేశముకాగలదు ఈసభలో అనేక ముఖ్యవిషయములనుగూర్చి చర్చజరుగగలదు. ప్రభుత్వమువారు యిప్పుడు అవలంబించుచున్న నిర్బంధవిధానములను గూర్చియు, శ్వేతపత్రముగూర్చియు, ఇండియా రాజ్యాంగవిధానమునుగూర్చియు, కాంగ్రెసుయొక్క సత్యాగ్రహమునుగూర్చియు, ఆంధ్రదేశమునకు సరిహద్దువిషయమై జరిగినతగాదానుగూర్చియు, సోషలిస్టులవిషయమున కాంగ్రెసువారివైఖరినిగూర్చియు చర్చలుజరుగవచ్చును.

అఖిలభారత వైద్యసంఘ కార్యనిర్వాహకసభ


అఖిలభారత వైద్యసంఘ కార్యనిర్వాహకసభ (ఆలిండియా మెడికల్ కౌన్సిల్ యొక్క యగ్జిక్యూటివుకమిటీ) జూలై ౧౧వ తేదివాడును ౧౨వ తేదివాడును డైరెక్టర్ జనరల్ ఆఫ మేజర్ జనరల్ స్ప్రాన్నల్ గారి అధ్యక్షతనజరిగెను. డాక్టరు ఇవుల్కర్, బిధన్ చంద్రరాయ్ వ్యాన్, సర్ హసన్ సుహ్రావర్ది మొదలగు డాక్టరులుహాజరైరి. భారతీయ వైద్యవిద్యయొక్క తనిఖీచేయుట పరీక్షలనుజరుపుట మొదలగు ముఖ్యవిషయములుకొన్ని చర్చించబడెను. వైద్యవిద్యను, వైద్యపరీక్షలను తనిఖీచేయుటకు కమిటీలు యేర్పాటుచేయబడినవి మంత్రసానులకు సంబంధించినవిద్యను పరీక్షలను తనిఖీచేయుటకు ఒకకమిటీయు, శస్త్రచికిత్సనుగూర్చి ఒకకమిటీయు, ప్రసూతివిషయములనుగూర్చి ఒకకమిటీయు యేర్పాటు చేయబడెను.

బ్రిటన్‌లోను జనరల్ మెడికల్ కౌన్సిల్ వారు భారతీయ వైద్యపట్టములను అంగీకరించుటకు వరకులేనియును విషయమునుగూర్చియు చర్చించబడెను.

౫౦ మైళ్ల పొడవు మంచుగడ్డ దిగజారుచుండుట

హిమాలయప్రాంతములలో భయము

బ్రహ్మపుత్రానదిలో ౫౦ మైళ్ళపొడవును ౮ మైళ్ళ వెడల్పునుగల బ్రహ్మాండమైన మంచుగడ్డయొకటి నెమ్మదిగా జరుగుచుపోవుచున్నదనియు, అది క్రమక్రమముగ కరుగుచున్నదనియు, అదిపూర్తిగా కరిగినప్పుడు ౧౮౭౦లో అస్సాం బెంగాలురాష్ట్రములను అధికముగ బాధించిన ప్రవాహముకంటె గొప్పప్రవాహము బ్రహ్మపుత్రలో సంభవించునదనియు నదియా సరిహద్దులోనుండు పొలిటికల్ ఆఫీసునుండి బ్రహ్మపుత్రలోయలోజిల్లా అధికారులకు తంతివార్తలువచ్చెను.



గోలకొండ బుక్ డిపో

మావద్ద ముద్రితమై ఖర్చైపోయిన గ్రంథములు.

౧. భారతీయ స్త్రీధర్మములు.
౨. పునహా వ్యవసాయ ప్రదర్శనము.
౩. హిందువుల పండుగలు.
౪. పంచముల చరిత్ర.
౫. తిప్పన్న చరిత్ర.

ఇవి మరల ముద్రింపబడవు

కొలదిగానున్న ప్రతులు

౧. కర్నూలురాజుల వంశావళి: చారిత్రిక కవిత; పూర్వము తాటాకుల ప్రతినుండి ముద్రించినది. ౫౦ ప్రతులుమాత్రమే మిగిలినవి. ౦-౨-౦

౨. కృష్ణాలహరి: శ్లోకములు, తెనుగు పద్యములు, ఆస్తికులకు పారాయణ యోగ్యము. కవిపండితులకు జ్ఞానవర్ధకము. ౨౫ ప్రతులుమాత్రమే మిగిలినవి. ౦-౧-౦

౩. చారుమినారు: పద్యములు, సచిత్రము. ౪౦ ప్రతులుమాత్రమే. ౦-౧-౦

౪. రఘునాథ్. శివాజీసేనాని సంబంధమగు అద్భుతమగు చారిత్రికగాథ. ౫౦ ప్రతులు మాత్రమే. ౦-౧-౦

ఇవి మరల ముద్రింపబడవు

తగ్గింపు ధరలు

౧. రెడ్డికుల నిర్ణయచంద్రిక: రెడ్లక్షత్రియత్వ నిరూపక గ్రంథము. సుమారు ౨౦౦ పుటలు. శ్రీ శేషాద్రిరమణకవి ప్రణీతము. ఇదివరలో ౧-౮-౦ వెలయుండెను, ఇప్పుడు ౧ రూపాయికి తగ్గింపు చేయబడినది. ౧-౦-౦

౨. ఉచ్ఛలవిషాద నాటకము: కాశ్మీరుచారిత్రిక నాటకము. సురవరము ప్రతాపరెడ్డిగారు కర్త. ఇదివరలో నిది ౧౨ అణాలుండెను. ఇప్పుడు వెలతగ్గింపబడినది. ౦-౧౦-౦

౩. సంఘోద్ధరణము: సంఘసంస్కార ప్రచారము చేయువారందరును చూడవలసిన గ్రంథము. ఇదివరలో ౯ అణాలుండెను. ఇప్పుడు ౦-౬-౦

౪. కృష్ణార్జున సంవాదము లేక గయోపాఖ్యానము: తిమ్మరుసు అల్లుడగు నాదెండ్ల గోపప్రధానికృతము ద్విపద. ఈ గ్రంథము మరెచ్చటను దొరకదు. సుమారు ౫౦ పుటలు. ఇదివరలో ౬ అణాలు వెలయుండెను. ఇప్పుడు ౦-౪-౦

౫. గోలకొండ సంవత్సరాది సంచికలు; మొదటిది రెండవది. రెండునుకలిసి ౨౦౦ పుటలు కలవు, సుమారు ౫౦ పటములు; ఇదివరలో నీరెంటివెల ౧ రూపాయి యుండెను- యిప్పుడు ౦-౮-౦

౬. గోలకొండ కవులసంచిక: పద్యములు ప్రకటింపబడిన కవులకు ౮ అణాలుండెను. ఇక ముందుకు అట్టివారు చందాదారులవలెనే కొనవలెను. చందాదారులకు ౧-౦-౦ ఇతరులకు ౨-౦-౦

యీతగ్గింపు ధరలు మూడు మాసములకు మాత్రమే. మూడు మాసములయనంతరము మరల యథావిధిగా హెచ్చింపబడును. పుస్తకములన్నియు నొకేతడవ కొనువారికి మేమే టప్పాఖర్చు భరింతుము.

యతులు మావద్ద దొరకును. ౧౦౦ కి ౨-౦-౦
౧౦౦ కి ౨-౦-౦

గోలకొండపత్రికా మేనేజరుకు వ్రాసి తెప్పించుకొనుడు.

ఆరోగ్యము: వైద్యము

సన్నిపాత జ్వర చికిత్స

(డాక్టరు కర్నె యల్లమందగారు)

ఈజ్వరము ఒకవిధమైన విషపు గాలివలన దోషప్రకోపమువలన గలుగుచున్నది. ఇది౭దినములు లేక ౧౧, ౧౫, ౧౮, ౨౧ దినములవరకు అత్యుగ్రముగా నుండి, తరువాత శాంతించును, లేక చంపును. దోషము యొక్క ప్రకోపములవలన వాతపిత్తశ్లేష్మములు త్రయ ప్రకోపములవలన సన్నిపాతము ౧౩ రకములున్నట్లు ఆయుర్వేదమందు వ్రాసియున్నారు. యీజ్వరము కలిగినవారికి క్రిందిలక్షణములుండును.

శరీరమంతయు తడికిపోవుట, బొబ్బలు లేచుట, నాలుక పల్లబడి లేక ఎర్రబడి ముండ్లువలె యేర్పడుట, శరీరమంత యుబ్బుట, నోటినుండి రక్తము పడుట. ముక్కునుండి చెవులనుండి రక్తము కారుట మొదలగులక్షణములు గలుగును. దోషముల యొక్క బలాబలముల ననుసరించి జ్వరమునందు భయంకర సంధిరోగము లేక సన్నిపాతము గలుగును. ... గొంతు, చెవులు, కాళ్ళు వీటి యొక్క సంధులయందు వాపు గలుగును. ... యేర్పడును. ... దీనిని జెప్పినను చెప్పవచ్చును.

ఇట్టి సాంక్రామిక రోగమునందు నాటువైద్యులు ప్రత్యక్ష జ్ఞానహీనులు సాధారణజ్వరముల కిచ్చునట్టి రసవిషగంధక పాషాణములు గలిసిన తైలము మందులను సర్వసాధారణముగా నుపయోగించుచున్నారు.

* * *

ఈమందులు శాస్త్రానుకూలముగా చేయవలెనన్న వైద్య శాస్త్రజ్ఞానము, అనుభవజ్ఞానము గలవారికి తప్ప సామాన్యులకు వీలుగునవి గావు. వీటిని మందు చేయవలెనన్న ముఖ్యద్రవ్యములను శుద్ధి చేయుటకు సహితము యెంతో ప్రయాసపడవలసి యున్నది. యీవిధముగా ... చేయవలసిన మందులను ... ఒక్కరోజు సేవించునట్లు జేసి రోగులకుపయోగించుచున్నారు; ... యేదిజరిగినను యున్నట్లు ... కొంతవరకు సంతోషపడవలసి యున్నది.

సన్నిపాతములో గర్భమందున్న పేగులు పుండ్లు పడి ప్రాణము పోవును, ఒకప్పుడు పేగులయందు పుట్టిన వ్రణము చితికి రక్తము ప్రవహించుటయు గలదు. అట్టివేళలో విషపాషాణములు గలిసిన యీమందులు చితికియున్న వ్రణము ద్వారా శరీరమునందుండు రక్తములో నికి పోయి ప్రాణాపాయమును కలుగజేయును; ... శరీరపుష్టి ... మొదలగునవి ... యీమందులు యిచ్చి ... రోగమును ప్రబలము జేయుచున్నారు. ఆహా! ఎంత ఘోరము శాస్త్రజ్ఞానహీనులు చేయునట్టి అవివేకచికిత్స వలన ఎందరు మృత్యుదేవతకు బలి యగుచున్నారో అపర్యాప్యమునకే తెలియవలెను. ... మోసపు మాటలు నమ్మి ... విషపదార్థమునైనను అమృతమువలె పుచ్చుకొనుచున్నారు. ఇది తెలిసిన యెంతటివారైనను ... వాపముక్తి ... గాక.

ఈమందులలో దేనిలోనైనను స్ఫోటక సంబంధమైన అమ్మవారి జ్వరములకు ఉపయోగించుట లేదుగదా! ఎందువలన అట్టి దోషము నశింపజేయుటకు యీమందులకు శక్తిలేదుగదా. యిట్టి రోగములు సన్నిపాత జ్వరమును యీమందులెట్లు తగ్గింపగలవు;

ఈమందులనిచ్చి సన్నిపాతమును పోగొట్టుచుండిరేదా యనికొందరనవచ్చును; సాధారణజ్వరము తీవ్రత్వముగా నున్నప్పుడు సన్నిపాతమని గ్రహించి యీమందులనిచ్చి రోగము ... లేకపోలేదు, ఇట్టి యొన్నియో సన్నిపాతములక్రింద చేర్చుకొనబడు చున్నవి.

... రోగము శమించుట శమించకపోవుట ... వైద్యుని ... లేదు, ఒకప్పుడు ... దోషముల యొక్క బలము తగ్గగానే జ్వర

[illegible] ఒకప్పుడు [illegible] మహమ్మదీయులు [illegible] యున్నది. [illegible] వైద్యమును [illegible] రోగము [illegible] చేయుచున్నది. [illegible]

అట్టివి కేవలము [illegible] ఉపయోగించవలసిన [illegible] వైద్యము [illegible] [illegible]

[illegible]

—సమదర్శి.

అది - ఇది - అన్నీ

క్రిందటి వారం మేము కృష్ణాపత్రికలో "ఒక ఆంధ్రాభిమాని" చేసిన పొరపాటును విమర్శించియున్నాం. అంతకన్న గొప్ప అపరాధం మా భాస్కర రామమూర్తి గారు చూపించారు. పాపం ఈ "ఆంధ్రాభిమాని" (ఆంధ్రరాష్ట్ర) పరిపాటులతో తెలిసినట్టులేదు. ప్రముఖాంధ్ర [illegible] ఒకమాట ఆంధ్రాభిమానులకు తెలుస్తుంది. అందులో [illegible] ......కొంతియైన (నైజాం ఆంధ్ర)లో మహారాష్ట్రులు [illegible] ......అదృష్టమేమో మనకి........ [illegible] విజ్ఞానము [illegible] ....మీవంటివారు ఆంధ్రజాతి [illegible] ఇప్పుడైనా ఆంధ్రాభిమానులకు తెలిసిందా? [illegible] ఇప్పుడేనాటి [illegible] మా మాసపత్రికలో [illegible] ఆంధ్రాభిమాని [illegible] ఇప్పటికి మా భాస్కర రామమూర్తి గారు క్షమించారా......కొవిమాందుకు [illegible]

* * * * *

[illegible] పత్రికలో [illegible] [illegible]

* * * * *

[illegible]

* * * * *

—సొంతముగా తెలుగువ్యాకరణము [illegible] శాస్త్రిగారిది. కాని తెలుగు భాషమాత్రం [illegible] ఎందుకంటారా? [illegible] కాని తెలుగుభాష ఇప్పటికిపట్టుకు [illegible] కు సరళంగారాదట. అయితే పెద్దమనుషుల్లో ఆంధ్రభాషను వీరు వ్రాతలలోనూ, పుస్తకాలలోనూ [illegible] ఏమిలాభం? వ్యాకరణం లోపం దేది [illegible] ఉపయోగపడుతుందా?

వీరిలో తెలుగు వ్యాకరణం నిలుపాలంటే, [illegible] ఆంధ్రులైనా వీరికి ఆంధ్ర వ్యాకరణం చేయాలి. లేకపోతే [illegible] కాలంలో హిందీలో మునిగి తేలారు; ఇప్పుడు తురకంలో మునిగి తేలుతారు—చివరకు తెలుగు వ్యాకరణం [illegible]

* * * * *

మద్రాసు ప్రభుత్వం గారి [illegible] ప్రదర్శనం పెట్టితే బాగా ఉంటుంది. [illegible] తాలూకాలోనూ, పుర [illegible] అన్ని పట్టణములలోనూ స్వదేశీ ప్రదర్శనాలను పెట్టి [illegible] దేశంలో [illegible] చేయవచ్చు. [illegible] విజాంరాష్ట్ర పత్రికలకు [illegible]

* * * * *

ప్రభుత్వంగారి [illegible] చందాలు ప్రతి [illegible] లోనూ [illegible] [illegible]

* * * *

నిజాంరాష్ట్ర విద్యావిధాన సంస్కర్తలకోలో [illegible] ఉర్దూభాష ద్వారా విద్య [illegible] తెలుగు [illegible] నిజాంరాష్ట్రములో [illegible] ఆంధ్ర సంస్థానములలో [illegible] విద్యాసౌకర్యము [illegible] ఏమి చేయుచున్నారు? [illegible] సంస్థానాలలో [illegible] పండితులు [illegible] సంస్థానాధిపతులు [illegible] విద్యా [illegible]

* * * *

[illegible] రెడ్డిగారికి [illegible] సంస్థానాలలో [illegible] హైదరాబాదులో [illegible] రెడ్డిగారు [illegible] ప్రతి ఆంధ్ర సంస్థానంలోనూ, [illegible] రెడ్డిగారి [illegible]

* * * *

[illegible] సంస్థానములలో [illegible] రెడ్డిగారు విద్యాసౌకర్యము [illegible] ఎంత [illegible] అందరికీ తెలిసినదే. [illegible] సంస్థానాధీశులు [illegible]

—(ముప్పవరాయుడు)

భజనసమాజస్థాపన

[illegible] యనంతగిరియను గ్రామమందు శ్రీసీతారామచంద్ర భజనభక్త సమాజమను పేరిట భజనసమాజమును స్థాపించి [illegible] తదాది ప్రతిదినము సాయంకాలము [illegible] రాములవారి దేవాలయమునందు భజనచేయుచున్నారు [illegible] రావుగారు తెలుపుచున్నారు.

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములలో ప్రకటింపబడును

సంవత్సరముచందా రూ. ౬-౦-౦

అర్ధసంవత్సరముచందా రూ. ౩-౦-౦

(అర్ధ సంవత్సరముకంటె తక్కువచందా తీసికొనబడదు.)

ఒకప్రతిక ౦-౧-౦

ప్రాతపత్రికకు వెల ప్రత్యేకము

ప్రకటనలకేట్లు ప్రత్యేకముగ వ్రాసిన తెలుపబడును.

కల్పికాస్త్రీలకు చాలాసరసము గనుక వర్తకులకు మంచిలాభము.

మేనేజరు

గోలకొండపత్రిక కార్యాలయము

సుల్తానుబజారు, హైదరాబాదు (దక్కన్)

STAMP

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad. Editor K. Balakrishna Redd